

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 132 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 18 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

## రక్తదానం చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి






**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవం ప్రధాని మోడీ 75 జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవా పక్వాడ కార్యక్రమాన్ని మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీ చౌరస్తాలో నిర్వహించారు.ఈ సందర్భంగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ముందుగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...భారత్ ను ప్రపంచం లోనే విశ్వగురువుగా తీర్చిదిద్దడానికి మోడీ ఆయన జీవితాన్ని దారబో శారన్నారు. ఆయన దేవుని చల్లని ఆశీస్సులు దీవెనలతో నిండు నూరేళ్ళు ఆయురోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.80 మంది యువకుల తో రక్తదానం చేశారు.దేశం ప్రజాసేవలో ఎల్లపుడు ముందుండి మార్గదర్శకాలుగా నిలిచిన దైవాంశ సంభూతుడు మోడీ ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉండాలని చల్లని దీవెనలు ఇవ్వాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ బుచ్చిరెడ్డి మన్మోహన్ రెడ్డి,రావుల భాస్కర్,నవారు మురళీధర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,నిఖిల్ సంతుగౌడ్ శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్నా నరసింహారెడ్డి కిరణ్ ఉత్తమ్,అడికే మహేందర్ రాజు కుమార్ రామకృష్ణ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ తిరుపతమ్మ ప్రభావతి



గోవర్ధన్ రెడ్డి,వల్లూరి శ్రీనివాస్ పాండురంగారెడ్డి రాజా వర్ధన్ రెడ్డి మజార్ సీహెచ్.ప్రభుదాస్ షకీల్ జీ.శంకర్, ఏ.శివ,జేఎం శ్రీనివాస్ ఎన్ను శంకర్ రెడ్డి,అమర్ రెడ్డి పొప్పట్ రమేష్ రెడ్డి,రవి మధుసూదన్,బాబు రావు,దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు మోదీ కృషి

**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి..**
**రాజేంద్రనగర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..**
**రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి తెలంగాణకు విముక్తి కలిగిన సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య పండుగ అని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి.బాబురావు అధ్యక్షతన రాజేంద్రనగర్ అంబేద్కర్ సర్కిల్లో జాతీయ పతాకం ఎగురవేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...1947 ఆగస్టు 15న బ్రిటీష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారని,కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయిందని గుర్తు చేశారు.అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడని,హైదరాబాద్ అటు ఇండియాలో,ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడన్నారు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారన్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ మరాఠ్వాడా,కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోందన్నారు.ఒకవైపు దేశ్ముఖ్



జాగీర్దార్,దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే,మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని గ్రామాల పై పడి ప్రజలను దోచుకొని హత్యాకాండను కొనసాగించారన్నారు.నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్ర వీగాడని అన్నారు.ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయన్నారు. భారతదేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారని పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్థాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు,ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడన్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించిందన్నారు.దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని,ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాంనవాబు లొంగుబాటు ప్రకటన చేశారన్నారు.ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బండారి బాలకృష్ణ పవన్ రాజ్ స్వామి కిరణ్ గౌడ్ శశిధర్ లక్ష్మీనారాయణ రాజు జంగయ్య,కవితలు పాల్గొన్నారు.

## మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలి

**హైదరాబాద్ :** ;మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రధాని మోదీ గారి జన్మదిన సందర్భంగా బోయినపల్లి లో వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందేర్భంగా ఆతన మాట్లాడుతూ ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి రీసెర్చ్ పెరగాలి.ఈ కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారు. వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తా. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, నరేంద్ర మోడీ గారు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. జీనోం యుగంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనబడాలి. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకో వాలి. ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చునన్నారు..మోడీ ప్రధానమంత్రిగా 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిరంతరం పనిచేస్తున్నారు. 25 ఏళ్ల యువకుని వలె ఆలోచన చేస్తారు. జ్వరం వచ్చింది, మోకాళ్ళ నొప్పులు వచ్చాయి అని ఒక్క రోజు కూడా పడుకోకుండా 365 రోజులు పనిచేస్తున్నారు.మోడీ గారి హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు. పళ్ళు అమ్ముకొనేవారు కూడా డిజిటల్ పే మెంట్ చేస్తున్నారు. బిచ్చగాళ్ళ దగ్గర కూడా స్కానర్ కోడ్స్ పెట్టుకుంటున్నారు. మోదీ గారికి జన్మదిన పురస్కరించుకొని జరుగుతున్న ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను.ఇలాగే అనేకమంది ముందుకు వచ్చి సేవను అందించాలని కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేజర్ రాజ్ కుమార్, ఆఉఓ సంజయ్ సింగ్, కొల్లి నాగేశ్వరరావు, భానుక నర్మదా మల్లికార్జున, దీపికా, శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పార్టీ పేరు టీఆర్ పీ

**హైదరాబాద్ :** తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా పరిచయం చేశారు. పార్టీ జెండాను రెండు రంగులతో రూపొందించారు. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్‌గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2021 డిసెంబర్ 7న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. 2023 నవంబర్ 8న మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే సమక్షంలో చేరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే, కులగణనపై దారుణమైన విమర్శలు చేయడంతో 2025 ఫిబ్రవర్ 5న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. తన కొత్త పార్టీ బీసీ సమాజాన్ని ఏకం చేసి, వారి రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం పోరాడే ప్లాట్‌ఫారమ్‌గా రూపొందించానని అంటున్నారు.బీసీల చేతిలో భూములు, సంపద మ, జకీయ అధికారం అమలు చేయడం లక్ష్యమని చెబుతున్నారు. "తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొచ్చామని బీసీలు ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడతాము." అని ప్రకటించారు. అయితే మల్లన్న పార్టీ పెట్టడం ఇదే మొదటి సారి కాదు. 2023లో 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో కొత్త పార్టీ ప్రకటించారు, కానీ అది ముందుకు సాగలేదు. ఇప్పుడు బీసీ ఎజెండాతో కొత్తగా ప్రయత్నిస్తున్నారు.తీన్మార్ మల్లన్న రాజకీయంగా ముఖ్యమంత్రి స్థానాన్నిపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో బీసీ సంఘాల కోసం సభలు నిర్వహించారు. ఇప్పుడు నేరుగా పార్టీ పెట్టడం ద్వారా.. బీసీల్లోని అన్ని కులాలను ఏకంగా చేసి ఆయన రాజ్యాధికారం చేపట్టాలని అనుకుంటున్నారు.

## షిటీమ్ డెకాయ్ ఆపరేషన్



**మంచిర్యాల,సెప్టెంబర్17(సూర్యరేఖ)** విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఐదుగురు ఆకతాయిలను మంచిర్యాల జిల్లా షిటీమ్ పట్టుకు న్నారు.మంచిర్యాల పోలిస్ స్టేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో పాఠశాలలు కళాశాలలు ముగిసిన అనంతరం బయటకు వెళ్ళే విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఐదుగురు ఆకతాయిలను మంచిర్యాల షిటీమ్ డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించామని మంచిర్యాల షిటీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు.ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలతో వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100,రామగుండం షీటీం నెంబర్ 6303923700,ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# గ్రామాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ రేషన్ దందా.!

**అక్రమ వ్యాపారం చేస్తున్న వారికి సహకరిస్తున్న డీలర్లు..**
**రేషన్ దుకాణాలలో తూకంలో మోసాలు.**

**నారాయణపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని పెద్ద మొత్తంలో ధన్వాడ,మరికల్,నర్వ,మండలాలకు సంబంధించిన వివిధ గ్రామాలలో ప్రతినెల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యం,కొందరు వ్యాపారస్తులు అక్రమంగా రేషన్ బియ్యం లబ్ధిదారుల నుండి రూ.20 కిలో ప్రకారం బియ్యం కొనుగోలు చేస్తూ లక్షలు కూడ పెట్టుకుంటున్నారు. ఇదే అరుదుగాచూసుకొని ఇది వారి వృత్తిగా భావిస్తూ,అక్రమ బియ్యానికి పాల్పడుతున్నారు, వ్యాపారానికి అలవాటు పడిన వారిపైన,వారి వాహనాల పైన పోలీసులు కేసులు నమోదు చేసిన,అక్రమ వ్యాపారం వదులు కోలేని పరిస్థితి నెలకొంది.అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు డీలర్ల సహాయము ఉందని వారిసహకారం లేకుండా,అక్రమదందా కొనసాగ




దని ప్రజలనుండి సమాచారం.ఇది ఇలా ఉండగా పలురేషన్ దుకాణాలలో తూకంలో బియ్యం తక్కువవస్తున్నాయని,మోసాలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ జరిపి,మోసం చేస్తున్న డీలర్ల పై డీలర్ షిప్ తొలగించాలని,రేషన్



దుకాణాలు ఎప్పుడు పడితే,అప్పుడు,దుకాణాలు తెరుస్తున్నారని,ఇప్పటి కైన ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తూ,లబ్ధి పొందుతున్న అక్రమ వ్యాపారస్తులపైన చట్టరీత్యాపరంగా అక్రమ రేషన్ బియ్యం దందాను వదులుకునే, విధంగా సంబంధిత అధికారులు తగు కఠినమైన చర్యలు చేపట్టాలని వివిధ మండలాల ప్రజలు పేర్కొన్నారు.

# సృష్టికర్త బ్రహ్మకు ప్రతి రూపమైన దేవశిల్పి విశ్వకర్మలు






**కాటేదాన్ లో ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం..**
**విరాట్ విశ్వకర్మ మహోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,స్వామి గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి,పి.కార్తీక్ రెడ్డి,లు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**విశ్వకర్మలు అద్భుత మైన నైపుణ్యం కలవారని, తమలోని అద్భుతమైన కలను ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచానికి చాటి చెప్పారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం కాటేదాన్ లో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వ సృష్టికర్త విశ్వకర్మ జయంతిని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు



హెూమము,ఉత్సవ మూర్తుల ఊరేగింపు కార్యక్రమాలను చేపట్టారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని



ఏర్పాటు చేశారు. శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి పూజా కార్యక్రమంలో భాగంగా లడ్డును పులిగిల్ల రమేష్ చారి రూ.90 వేలకు వేలంలో దక్కించుకున్నారు. పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిధులు గా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్,బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికర్త బ్రహ్మకు ప్రతిరూపమైన దేవశిల్పి విశ్వకర్మ అని కొనియాడారు విశ్వకర్మను నాగరికతకు మూలపురుషునిగా అభివర్ణించారు. విశ్వబ్రాహ్మనులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామన్నారు. ప్రపంచానికి సృష్టికర్త,శిల్పకళ నిపుణుడు,వాస్తు శాస్త్ర పితామహుడు విశ్వకర్మ స్ఫూర్తి మనందరికీ ఆదర్శనీయమని వారు అభివర్ణించారు.విశ్వకర్మ మహెూత్సవాలు సమాజంలో కళలు,చేతివృత్తుల ప్రాముఖ్యతను చాటి చెబుతాయని అన్నారు. సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పదని,వారి కృషి, నైపుణ్యం లేనిదే అభివృద్ధి అసాధ్యమని కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పులిగిల్ల రంగాచారి, చెన్నయ్యచారి రవీంద్రచారి,జ్ఞానేశ్వర్ చారి శ్రీనివాస్ చారి,మాధవచారి,మహేష్ చారి సంతోష్ చారి, దిలీప్ చారి,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేశ నాయకుడు నరేంద్రమోడీ జన్మదిన వేడుకల సందర్భంగాశివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నాయకురాలు నల్లుల సంగీత


**బెల్లంపల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)**దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి శివాలయంలో బిజెపి నాయకురాలు నల్లుల సంగీత పూజలు చేశారు అనంతరం కాంటా చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మోడీ ఆయురారోగ్యాలు, దేశాభి వృద్ధి కోసం శ్రేయస్సు కలగాలని కోరుతూ, వెంక టేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించ బడ్డాయి.భక్తులు పులిహోర,చక్కెర పొంగలి,కేసరి



దద్దోజనంతో పాల్గొని పూజాభిషేకాన్ని మరింత ఆధ్యాత్మికంగా చేసుకున్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నర్సాపూర్,కొల్చారం,సెప్టెంబర్17(సూర్యరేఖ)** విశ్వకర్మ సకల చరాచర సృష్టికి సమస్త వృత్తులకు మూలకారకుడైన విశ్వకర్మ జయంతి సందర్భంగా నర్సాపూర్ సమీపంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,పిల్లి ఆనంద్ కుమార్,వెంకటేష్ గౌడ్,సుధాకర్ రెడ్డి,రాకేష్ గౌడ్,జాన్,వడ్ల సుధాకర్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు వై.శ్రీధర్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** విరాట్ విశ్వకర్మ భగవానునికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ గ్రామంలో విరాట్ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో భాగంగా మల్లేష్ చారి,రాఘవేంద్రచారి ఆధ్వర్యంలో ఘనంగా జయంతిని నిర్వహించారు.అందులో భాగంగా ముఖ్యఅతిథులుగా ఆయన రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పున్నమినేని మల్లేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పసుపుల ముదిరాజుతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ముదిరాజ్,బండారి బాలకృష్ణ,ఎల్ వెంకటేష్,సరిత రెడ్డి,రమాదేవి,లావణ్య,సుధాకర్ రెడ్డి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు..






**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రధాని నరేంద్రమోడీని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉంటూ దేశాన్ని మరింత అభివృద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బుక్కా వేణుగోపాల్ అన్నారు.భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం,విశ్వకర్మ జయంతి,తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేదాన్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా రక్తదాన శిభిరం జాతీయ పతాక ఆవిష్కరణ,విశ్వకర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ..1948 సెప్టెంబర్ 17 న భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ నిజాం పాలనకు ముగింపు పలికిందన్నారు.ఈ విజయంతో హైదరాబాద్ రాష్ట్రం భారత సంఘంలో విలీనం అయి,తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్యం సమానత్వం స్వేచ్ఛ లభించాయన్నారు. విమోచనకు ముందు తెలంగాణ ప్రజలు నిజాం నియంతృత్వ పాలన ఫ్యూడల్ దోరా వ్యవస్థ కింద ఎన్నో కష్టాలు అనుభవించారన్నారు. తెలంగాణ విమోర్చ దినం అనేది త్యాగం,పోరాటానికి ప్రతీక,స్వేచ్ఛ కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకునే రోజు అన్నారు.ఇది తెలంగాణ ఆత్మగౌరవం ఐక్యత,స్వేచ్ఛా విలువలకు ప్రతీకాత్మకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,ఓబీసీ స్టేట్ లీడర్ అడికే రాజు, ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి,రావుల భాస్కర్ బల్ల శ్రీనివాస్ యాదవ్,వెంకట్ రమణ గుప్తా,బొమ్మ రాజు నర్సింహ్మా జగన్ మురళీధరన్ రెడ్డి,మైలార్ దేవ్ పల్లి డివిజన్-1 ప్రెసిడెంట్ గోదా పండు యాదవ్,గురుడి అంజి,వై.నర్సురెడ్డి,రామ్ గౌడ్,వల్లూరు శ్రీనివాస్ వై.ప్రభాకర్,రవి కుమార్,జేఎం శ్రీను,జే.వినయ్,డి. వేణు జే.విజయ్ ఎం.రాఘవేంద్ర రెడ్డి,డి.శరణ్,ఎండీ హబ్బీ,ఎండీ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి.

**నారాయణపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్,క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసులనుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన జిల్లాప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, ఎస్పీ.యోగేష్ గౌతమ్,జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్,శ్రీను,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకు మార్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్,అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మూలవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు..




**నిజాంపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మూల విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బ్రహ్మంగారి ఆలయ ప్రాంగణం వద్ద విశ్వకర్మ చిత్రపటానికి ఉంచి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించామన్నారు. విశ్వకర్మ భగవానుడు జయంతి రోజున పరిశ్రమలు కర్మాగారాలు అన్ని రకాల యంత్రాలకు పూజ చేస్తామని తెలిపారు.విశ్వ కర్మలను ఏ ప్రభుత్వం గుర్తించలేదని,ఇప్పుడున్న ప్రభుత్వం అయిన విశ్వకర్మలను గుర్తించి విశ్వకర్మల సంక్షేమానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పులిమామిడి నరసింహ చారి ఉపాధ్యక్షులు సత్యనారాయణ,కోశాధికారి ఎల్లం,రామస్వామి బాల్ నర్సింలు, సుదర్శనం స్వామి బాబురావు మురళి నాగరాజు,రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ విమోచన పజాపాలన దినోత్సవం..




**నిజాంపేట,సెప్టెంబర17(సూర్యరేఖ)** మండల మండల వ్యాప్తంగా బుధవారం తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రాజిరెడ్డి,తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్,గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ,జాతీయ జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎందరో త్యాగమూర్తుల ఫలితమే తెలంగాణ అని మండల ప్రజలందరికీ తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐప్రీతి,తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్,ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ వినయ్,గ్రామ కార్యదర్శి నర్సింలు,ఏఈఓ రమ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు కొమ్మాట బాబు,వెటర్నరీస్టాప్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

విఠలేశ్వర ఆలయంలో శంకర్‌పల్లి బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు..



**శంకర్‌పల్లి,సెప్టెంబర్17(సూర్య రేఖ)** భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల,మున్సిపల్ బిజెపి నాయకులు పట్టణ పరిధిలోని విట్టలేశ్వర ఆలయంలోని హనుమాన్ కి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా శంకర్‌పల్లి బిజెపి నాయకుల మాట్లాడుతూ... మోదీ నాయకత్వంలో దేశం ఇంకా అభివృద్ధి చెందాలని స్వామి వారిని కోరుకున్నట్టు వారు తెలిపారు. దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు.నేడు నరేంద్రమోదీ భారత ను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘన తను చాటి చెబుతున్నారని అన్నారు.నేడు నరేంద్రమోదీ భారతను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘన తను చాటి చెబుతున్నారని అన్నారు.ప్రజల కోసం,దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములుగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా,మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి మున్సిపల్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్,నాయకులు కాశీనాథ్, వీరప్ప,పండిత్ రావుగౌడ్ ప్రవీణ్, వెంకటేష్,రాజేష్ గౌడ్ ఉన్నారు.

# 2025 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్..



**నారాయణపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయపతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...భారత దేశములో అందరికి ఆగస్ట్15న స్వతంత్రం వస్తే నిజాం ప్రాంతంగా పిలు వబడుతున్న హైదరాబాద్ ప్రాంతానికి స్వతంత్ర సమరయోధులు పోరాటంతో సైనిక చర్యను జరిపి 1948 సెప్టెంబర్ 17న,భారత యూనియన్ లో కలిపి ప్రాంతానికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యంను కల్పించారని అన్నారు.ఆ క్రమంలో దేశంలో అన్ని సంస్థనాలు భారత యూనియన్ లో కలిసినప్పటికి నిజాం రాజు కలవడానికి ఇష్టం లేక పోవడం,అలాగే అప్పట్లో ఖాసీం రజ్వి ప్రజలపై జరిపే హింస పెరిగిపోవడంతో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి వారు పోరాటాలు సాగించేవారని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రు, పప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్,ల చోరవతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు.చరి త్రను మనం మరవకూడదని చరిత్రను తెలుసుకోవాలని తెలిపారు.జిల్లా పోలీసు పనితీరు చాలా బాగుందని అదే ఉత్సాహంతో ఇంకా బాగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు,పోలీసు అధికారులు సిబ్బంది అందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2025 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం -2025ను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పరిపాలనా భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు,బోధన,బోధనేతర,ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్బీనగర్ లో శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు..



**శంకర్‌పల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ హాజరై విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రజా సమస్యల పరిస్కారం కోసం ధర్పల్లి నర్సింహులు బృందం కృషి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ యందలి ప్రజా సమస్యల పరిస్కారం కోసం కేశవస్వామినగర్ వెల్ ఫేర్ సొసైటీ ముందుంటుందని సొసైటీ అధ్యక్షులు ధర్పల్లి నర్సింహులు పేర్కొన్నారు.కేశవస్వామినగర్ నుంచి గోశాల వెళ్లే రహదారిలో వర్షం నీరు పొయ్యేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేసిన పనుల్లో వేసిన 8 మంన్ హెుల్స్ కవర్లు కృంగి పోయి ప్రజలు నడవాడని భయపడే రీతిలో మారిపోయాయి.కేశవస్వామినగర్ వెల్ ఫేర్ సొసైటీ అధ్యక్షులు ధర్పల్లి నర్సింహులు,కార్యదర్శి బి.వెంకటేష్ యాదవ్,కోశాధికారి డి.లక్మన్,ల కృషితో జీహెచ్ఎంసీ,వాటర్ వర్క్స్ చొరవతో మరమ్మతులు చేయించడం జరిగిందని,ప్రజలు సంతోషం వ్యక్తం చేసారని,వారి సంతోషమే మాకు ప్రోత్సాహమని అధ్యక్షులు ధర్పల్లి నర్సింహులు పేర్కొన్నారు.

## ప్రజాపాలన ప్రభుత్వంలో నూతన గ్రామ పాలనాధికారుల నియామకం హర్షణీయం..

కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**రంగారెడ్డి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రజాపాలన ప్రభుత్వంలో నూతన గ్రామ పాలనాధికారుల నియామకం హర్షణీయం అన్నారు. కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి బుధవారం కేశంపేట మండలంలో వివిధ గ్రామాలకు నూతనంగా నియమితులైన గ్రామ పాలనాధికారులను (జిపిఓ) బుధవారం కేశంపేట్ మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జండ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి..



**నారాయణపేట,సెప్టెంబర్ 17 (సూర్య:రేఖ)** సెప్టెంబర్ 17 తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్దించిన రోజు అని,రజాకార్ల నిరంకుశ పాలన నుండి విముక్తి లభించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపు కుంటుంది.అందులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకలకు మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జండా ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి,కలెక్టర్ సిక్తా పట్నాయక్. పాల్గొన్నారు.మంత్రి శ్రీహరి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎంతోమంది త్యాగాలఫలితం ఈ స్వాతంత్ర్యం అని మొత్తందేశానికి ఆగస్ట్ 15, 1947న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు మాత్రం సెప్టెంబర్ 17,1948 దినమున వచ్చిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత,ఈ ప్రభుత్వానికి దక్కుతుందిని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము,గృహాలకు ఉచిత 200 యూనిట్ల విద్యుత్ పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి,అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందించిందని చెప్పారు.ప్రజాపాలనలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

# భారత ప్రధాని నరేంద్రమోడీ 75వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ

**కామారెడ్డి,సెప్టెంబర్17(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ హైమద్,లు మాట్లాడుతూ... భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది.ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ. సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి ఎస్సై సాధు లింబాద్రి,లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్ ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్ వెంకటేష్,లు పాల్గొన్నారు



# బలిదానాలు,త్యాగాలతోనే తెలంగాణకు స్వాతంత్ర్యం





**ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 17(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు డి.శ్రీకాంత్ రావు,గోల్కొండ డివిజన్ గంప సతీష్ కుమార్,ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనలో,రజాకారుల ఆకృత్యాలకు విసిగి పోయిన ప్రజల తిరుగుబాటుకు బాసటగా నిలిచి వారికి విముక్తి కల్పించేందుకు వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో చేపట్టి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంఐఎంకు తలొగ్గి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడం లేదని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలప్రసాద్ తివారి ఇంద్రసేనారెడ్డి అర్పన్ కాంత్,అనిల్,నితీష్ రెడ్డి దినేష్ రాజేష్ రజనీకాంత్,భాస్కర్, సంతోష్ నాగేంద్ర ప్రకాష్ రెడ్,ఆమంచి శ్రీకాంత్ సాయి రాజేష్, శ్రీనివాస సరళ గీత తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి






**నారాయణపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 దాకా ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛతాహి సేవకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు.బుధవారం జెడ్పీ కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవ పక్షోత్సవాలు 2025లో భాగంగా బుధవారం జిల్లా కలెక్ట ర్ స్వచ్ఛతహీ సేవకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..స్వచ్ఛత పైన గ్రామ పరిశుభ్రత గ్రామాల్లో ప్లాస్టిక్ నిర్మూలన అలాగే చెత్తాచెదారం తొలగించడం వంటి కార్యక్రమాలు అలాగే గ్రామ పంచాయతీలో గల ఎంపీడబ్ల్యూ వర్కర్లలకు సఫాయి మిత్రా శివీర్ ద్వారావాళ్లకు హెల్త్ చెకప్ క్యాంపులు నిర్వహించాలన్నారు.అందులో భాగంగానే భారతదేశమంతటా 25 సెప్టెంబర్ నాడు,జాతీయ స్థాయి శ్రమదానం కార్యక్రమాన్ని ఏక్ దిన్ ఏ ఘంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా దేశ మంతటా ఉదయం 8 గంటలకు ప్రజలందరూ,ప్రజా ప్రతినిధులు,అధికారులు అందరు ఒక గంట సేపు పాల్గొనే విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం అక్టోబర్ 2 నాడు స్వచ్ఛభా రత్ దివస్,తో ముగుస్తుందని ఈ సమాచారం అంత గౌవర్నమెంట్ అఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయాల్సి ఉంటుందనీ తెలిపారు.స్వచ్ఛతహీ సేవలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛత ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ డిఓ మొగులప్ప స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా మేనేజర్ మాలిక్ పాషా భార్గవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలలి..

**తాహసిల్దార్ శ్రీనివాస్,కు వినతిపత్రం..**



**నిజాంపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని బుధవారం తాహసిల్దార్ శ్రీనివాస్,కు మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొత్త మండలం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టులకు ఇప్పటివరకు ఇండ్ల స్థలాలు కేటాయించడం లేదని, ఇప్పుడున్న ప్రభుత్వం స్పందించి ఇళ్లస్థలాలు మంజూరయ్యేలా చూడాలన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజెయు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అజ్గర్,ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ గౌడ్, కోశాధికారిబండారిసిద్ధ రాములు,భరత్ రెడ్డి, భైరవరెడ్డి,శ్రీకాంత్,బాల్ రాజు,చంద్రయ్య,సంజీవ్, తదితరులు ఉన్నారు.

## నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ..



**నిజాంపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ75వ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శ్రీసాయి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్రమోడీ భారతదేశానికి చేస్తున్న సేవలు గొప్పవని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తల ఆయుష్షు పోసుకొని వందేళ్లు జీవించాలని దేశానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి,కిషన్ మెర్చా ఆకుల రమేష్,నరేష్ మహంకాళి సందీప్ గౌడ్,అంజయ్య, జైల్ సింగ్,జాల పోచయ్య,శ్రీనివాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం తలదించుకున్న రోజు తెలంగాణ విమోచన దినోత్సవం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం తలదించుకున్న రోజు,400 ఏండ్ల నరకయాతనకు విముక్తి కలిగిన రోజు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అని నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా జి యగూడ డివిజన్ పురాణపూల్ సర్కిల్ ల్లో విమోచన దినోత్సవం సందర్భంగా నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం జియగూడ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బోహిని దర్శన్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన పూర్వీకుల గుండెలపై నిజాం రజాకార్లు మోపిన గుదిబండ గాయాలను, పునరావృతం కాకుండా తరువాతి తరాలకు గుర్తు చేసేందుకు ప్రతి ఒక్కరు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపాలని అన్నారు.బానిస బ్రతుకుల కన్నీళ్లకి విమోచనం నిజాం రజాకార్లను ఎదిరించి స్వాతంత్రం సాధించిన యోధులను స్మరించుకునే రోజే ఈ తెలంగాణ విమోచన దినం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వి.శ్రీనివాస్ గురునాథ్,అమర్ నాథ్,మురళి జగదీష్ రమేష్ నిఖిలేష్ శ్రీనివాస్ సంజు పెంటయ్య గోపాల్ మల్లేష్,జగన్ నరేష్ గుప్త,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతిరూపం.. అమరవీరుల స్తూపం..






**తెలంగాణ అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన**
**హాజరైన ఆచార్య కోదండరాం,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**ఉద్యమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**షాద్ నగర్,సెప్టెంబర్ 17(సూర్యరేఖ)** తొలి తెలంగాణ పోరాటంలో అమరవీరుల త్యాగాలు.. మళ్లీ తెలంగాణ ఉద్యమ దశలో పోరాటయోధుల ప్రాణార్పణం..తెలంగాణ సాధనకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. అలాంటి తెలంగాణ అమరవీరులకు గుర్తుగా ఒక స్థూపాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్యమకారుల కోరిక మొత్తానికి ఫలించింది.స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల పక్కన అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం బుధవారం జరిగింది.ఆచార్య కోదండరాం,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ స్థూపం ఏర్పాటు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఉద్యమ సంఘాల జేఏసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు,బిసిసేన నాయకులు పాల్గొన్నారు.

# చదువులోనే కాదు..కళల్లోను రాణిస్తూ.!

### జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న చేవెళ్ల గురుకుల అమ్మాయిలు.!

### శిల్పారామంలో పోటీలకు ఎంపికైన వైష్ణవి బృందం..

### అభినందించి,మెమోంటోలను అందజేసిన ప్రిన్సిపాల్ మాలతి








**రంగారెడ్డి,సెప్టెంబర్17(సూర్యరేఖ)**సాంఘిక సంక్షేమ గురుకులాల్లోని విద్యార్థినులు చదువుతో పాటు కళా ఉత్సవ పోటీలలో నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. మానసికోల్లాసాన్ని కలిగించే కళలపై విద్యార్థినులు ఆసక్తి చూపుతున్నారు. మంగళవారం మహేశ్వరం మండలం తుక్కుగూడలోని శ్లోకం ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన పోటీలలో చేవెళ్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీలు కళా ఉత్సవ పోటీలలో చేవెళ్ల గురుకుల అమ్మాయిలు ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించారు. ఇందులో భాగంగా వైష్ణవి బృందం థియేటర్ ఆర్ట్స్ మరియు 2డి అర్ట్స్ లలో అశ్విని అనే అమ్మాయి త్వరలో శిల్పారామంలో జరగబోయే రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలు-2025 పోటీలకు చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికలు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ మాలతి తెలిపారు. కళా ఉత్సవాల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినీలకు ప్రిన్సిపల్ మాలతి అభినందించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించి గెలుపొందిన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అమ్మాయిలను ఘనంగా సన్మానించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ ప్రణిత మాట్లాడుతూ... విద్యార్థినీలు చదువుతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు కూడా పాల్గొని మీ ప్రతిభను దేశవ్యాప్తంగా చాటుతూ తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న కంది ఆగిరెడ్డి,కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో విశ్వకర్మ కమిటీ ఆధ్వర్యంలో శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు.యజ్ఞ మహోత్సవం పూజ కార్యక్రమంలో మాజీ గడ్డిఅన్నారం మార్కెట్ వైస్ చైర్మన్ కంది ఆగిరెడ్డి,మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంది ఆగిరెడ్డి,కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,లను విశ్వకర్మ సంఘం కమిటీ ప్రతిదులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ చారి రామచంద్రచారి,కోటేశ్వర చారి,కుమార్ చారి, నాగరాజుచారి,కాసోజు నర్సింహ చారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలమే స్వరాష్ట్రం..

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి సెప్టెంబర్17(సూర్యరేఖ)** అమరుల త్యాగం ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ అన్నారు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం అమరులైన తెలంగాణ సాయుధ,రైతాంగ పోరాట యోధులకు స్వతంత్ర సమరయోధులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు ఘటిస్తూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని ఆమె అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రజా ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల పట్ల మిక్కిలి గౌరవాన్ని ప్రకటిస్తూ కోటి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయంలో నామకరణం చేయడం జరిగిందని ఆమె అన్నారు.ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని,ప్రభుత్వం రంగ సంస్థల్లో కొత్త ఉద్యోగ కల్పన కోసం జాబ్ క్యాలెండర్ను ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు

## కేశంపేటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

**హాజరైన మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి**



**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ?ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల కేంద్రంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో తహసీల్దార్ ఆజాం అలీ ఖాన్,లు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమాలకు మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,మాజీ సర్పంచులు యెన్నం శ్రీధర్ రెడ్డి,తలసాని వెంకట్ రెడ్డి,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారంతా ప్రజాపాలన దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు.ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ,ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ సేవకుడు విజయ్ మహారాజ్ నేతృత్వంలో కాశీ బుగ్గ శివాలయంలో పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**బహదూర్ పురా కిషన్ బాగ్ ప్రాంతంలో గల చారిత్రాత్మక పురాతన కాశీ బుగ్గ శివాలయంలో ఆలయ ప్రధాన సేవకుడు విజయ్ మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీపరశురామ్ సేవా మండల్ వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా,లోకేష్ ఇండోరియా బృందం పాల్గొని భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం నిర్వహించి ప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ...ప్రదోషం అంటేనే పాపాలను తొలగించేదని అన్నారు. శివపూజ చేయడం వల్ల గత జన్మల పాపాలు,ప్రస్తుత జన్మలో తెలియకుండా చేసిన పాపాలు కూడా నశిస్తాయని అన్నారు.ఈ పూజా కార్యక్రమంలో నవీన్ అగర్వాల్,శివ యాదవ్,ప్రవీణ్ యాదవ్,విశాల్ అగర్వాల్,తదితర భక్తులు హాజరయ్యారు.

# ఘనంగా రామంతపూర్ లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు






**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం రామాంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో రామంతపూర్ హోమియోపతి హాస్పటల్ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ఘన నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...1947 ఆగస్టు15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు.కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది.అప్పుడు హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని ఆనాటి హోంశాఖ మంత్రివర్యులు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాంసర్కార్ మెడలు వంచి హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందని,అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు బిజెపి నాయకులు రేవు నరసింహ కురుమ వల్లపు జగన్ యాదవ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్ రవీందర్,శాగారవి, వేముల తిరుపతయ్య జి.సురేష్,దర్శనల సుధాకర్ శైలేందర్, పలుగుల అంజయ్య పటేల్,తమ్మలి రవి కల్మకలలింగం, మహేశ్వర్ రెడ్డి,శీలం సోమశేఖర్ వేముల వెంకట్ రెడ్డి, ఉపేందర్ యాదవ్,దయాకర్ రెడ్డి, ఇలిటం నరసింహారెడ్డి సిహెచ్.రాములు, పర్వతాలు,శర్మ, మల్లేష్ యాదవ్,మురళి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాలు వెల్లకట్టలేనిది

**మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**

**బీఆర్ఎస్ ఆఫీసులో ఘనంగా జాతీయ సమైక్యతాదినోత్సవ వేడుకలు..**



**మెదక్ ప్రతినిధి,సెప్టెంబర్17(సూర్యరేఖ)**తెలంగాణ సాయుద రైతాంగ పోరాటంలో అమరుల త్యాగాలు వెల్లకట్టలేనిదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారని గుర్తుచేశారు.ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శమన్నారు.రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు.బీఆర్ఎస్ హయాంలో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.భారతదేశ బౌగోళిక నిర్మాణంలో తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును జాతీయ సమైక్యతా దినంగా మనమంతా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని,ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్,లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఆర్కేశ్రీనివాస్, సుంకయ్య,సలాం,మయ మల్లేశం మెదక్, హవెలిఘనపూర్,శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజగౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,పట్లోరి,రాజు,నాయకులు లింగ రెడ్డి,కిష్టయ్య మార్గం ఆంజనేయులు,మోచి కిషన్,సాదిక్ అలీ చంద్రశేఖర్ గౌడ్, మధు పాపయ్య మహమ్మద్ హుస్సేన్,పెరికే కిషన్, నియోజకవర్గంలోని మండల నాయకులు,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిరాట్ విశ్వకర్మ భగవానుడు ప్రపంచపు తొలి వాస్తు శిల్పి

**షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..**

**ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ మాజీ చైర్మన్ కే.నరేందర్**



**షాద్‌నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ):** ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా విశ్వకర్మ భగవానుడిని గుర్తిస్తారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ మాజీ చైర్మన్ కే. నరేందర్,లు పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో జరిగిన విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొని వారు ప్రసంగించారు. విశ్వకర్మ భగవానుడు దైవిక శిల్పి,వాస్తుశిల్పిగా దేవతల కోసం ఆయుధాలు వాహనాలు భవనాలు ద్వారకా నగరాన్ని సృష్టించారని వారు వివరించారు. త్రిమూర్తులలో ఒకరైన బ్రహ్మదేవుని కుమారుడని విశ్వాసం ఉందని గుర్తుచేశారు. చేతివృత్తులవారు ఇంజనీర్లు,వాస్తుశిల్పులు,మెకానిక్స్ వంటి వృత్తులవారు విశ్వకర్మ పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శివ మారుతి దేవాలయం నుండి ఫరక్‌నగర్ విశ్వకర్మ దేవాలయం వరకు స్వామివారి ఊరేగింపును నిర్వహించారు.ఘనమైన భక్తి శోభాయాత్రలో భక్తులు,సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించగా, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు,నాయకులు పాల్గొని విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని నమో వాలీబాల్ టోర్నమెంట్..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని సేవా పఖ్వాడ 2025లో భాగంగా గుడిమల్కాపూర్ డివిజన్ యందలి శివబాగ్ ప్రాంతంలోని తాళ్లగడ్డ రాజాలింగయ్య కబ్బాడి స్టేడియంలో భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన నమో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోసం వెంకటేశ్వర్,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే తదితరులు పాల్గొని ప్రారంభించారు.

## ఘనంగా లంబడి తండా గ్రామ పంచాయతీలో దినోత్సవం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి మండలంలోని లంబడి తండా గ్రామ పంచాయతీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం తరఫున స్పెషల్ ఆఫీసర్ పావని,లంబడి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు బాలు యాదవ్,అజ్మీర సుభాష్,అజ్మీర శ్రీనివాస్ అజ్మీర బాలాజీ,రంగరోజా, శ్రీలత,రాజశేఖర్,మల్టీపర్పస్ వర్కర్ పోశం దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రజాపాలనపై అవగాహన పెంపొందించేందుకు, గ్రామాభివృద్ధికి పంచాయతీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయడం కోసం నిర్వహించబడింది.స్పెషల్ ఆఫీసర్ పావని గ్రామ అభివృద్ధిపై పంచాయతీ అధికారులతో సమన్వయం అవసరం అని తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం..





**బెల్లంపల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు.బెల్లంపల్లి పట్టణంలో పాత బస్టాండ్ వద్ద పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి,తాండూరు మండలంలోని మార్కెట్ వద్ద మండల అధ్యక్షులు భరత్ కుమార్,మోడీనగర్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి జెండాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం బుధవారం మార్కెట్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలన నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రాంతానికి విముక్తి కల్పించి భారత దేశంలో విలీనం చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే అధికారికంగా జరపడం లేదన్నారు.బిజెపి అధికారంలో వస్తే విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భరత్ కుమార్,జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్,సీనియర్ నాయకులు పులగం తిరుపతి,శేషగిరి,పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు శీతల్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,విఘ్నేష్,ప్రదీప్, చరణ్,విజయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ పురుషుడు నరేంద్రమోడీ, ప్రధాని కావడం దేశ ప్రజల అదృష్టం






ఘనంగా తాండూరులో జన్మదిన వేడుకలు..

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** భారత దేశాన్ని ఉద్ధరించడానికి పుట్టిన కలియుగ పురుషుడు దైవం నరేంద్రమోడీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ప్రియతమ నేత,దేశ ప్రజల ముద్దుబిడ్డ నరేంద్రమోడీ 75వ జన్మదిన వేడుకలు బుధవారం బెల్లంపల్లిలో కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో స్థానిక శిశు మందిరంలో విద్యార్థులు,సిబ్బంది మధ్య ఘనంగా నిర్వహించారు.కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. తాండూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల అధ్యక్షులు భరత్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ...నరేంద్ర మోదీ ఈ దేశానికి ప్రధాన మంత్రి కావడం దేశ ప్రజల అదృష్టం అని అన్నారు. ఇలాంటి నాయకుడు ఇప్పటి వరకు దేశంలో పుట్ట లేదన్నారు.యావత్ ప్రపంచం మోదీ లాంటి వ్యక్తి వారి దేశానికి ప్రధాని కావాలని కోరుతున్నారని తెలిపారు.అన్ని దేశాల్లో ఆర్థిక సంక్షోభం వచ్చి కొట్టుమిట్టాడుతున్నాయని కానీ భారతదేశాన్ని మోడీ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని అన్నారు. శ్రీలంక పాకిస్తాన్ నేపాల్ బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో వారి పాలకులను తరిమేశారని అన్నారు.కానీ మన దేశంలో సుస్థిర నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతున్నాదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,ఎఫ్సిఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు శేషగిరి,పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి తాండూరు మండల అధ్యక్షులు భరత్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శీతల్ గోవర్ధన్,రాజులాల్ యాదవ్,పుట్టకుమార్, ప్రదీప్,నర్సింగ్,చరణ్, విఘ్నేష్ విజయ్ రాజేశ్వర్ రాములు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు






**డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర**

**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ బిజెపి కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ షామీర్పేట్ ధర్మారెడ్డి హాజరై జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ...ఆనాడు నిజాం సర్కార్ నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడి తెలంగాణ ప్రజలకి విముక్తిని ఇచ్చారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.ఈ సందర్భంగా ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ...నిజాం సర్కార్ తెలంగాణ ఆడబిడ్డలమానప్రాణాలు దోచుకున్న రజాకర్లకు మద్దతు నిస్తూ ప్రజల ఉసురు పోసుకున్నారు. ఎంతోమంది సాయుధ పోరాటాలు పురిటి గడ్డలో తెలంగాణ చాకలి ఐలమ్మ,కొమరం భీమ్ లాంటి ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారు.ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేసిన నిజాం సర్కార్ ని తలవంచేలా చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘనంగా నివాళులర్పించాలని రేపు రాబోయేది మన ప్రభుత్వమే అని సెప్టెంబర్17 విమోచన దినోత్సవం అధికారికంగా ప్రభుత్వ లాంఛనాలతో జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్ అంజిరెడ్డి,నామ అనిత,సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మచారి, షామీర్పేట్ హనుమంత్ రెడ్డి బింగి దశరథ్ గౌడ్, జాజుల నాగేష్ గౌడ్ మీనంపల్లి సురేష్ గౌడ్, మామిళ్ళ బాలరాజు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, శ్రీధర్ గుప్తా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,ఫకీర్ నర్సిరెడ్డి మద్దెల పద్మ,మంగ శరత్ ముదిరాజ్ కట్టా కృష్ణారెడ్డి రామయ్య సాయి వెంకట్ ముదిరాజ్, నవీన్ జయరాం నిశాంత్ భాస్కర్ గౌడ్,గౌరిగిరాజు, అరుణ్,సాయి ముదిరాజ్ రాజు వంశీ అఖిల్ సునీల్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





**రామాయంపేట,సెప్టెంబర్ 17(సూర్యరేఖ)** ప్రజలకు పారదర్శకంగా,వేగవంతంగా సేవలందించడం ప్రభుత్వ ప్రధానధ్యేయమని అధికారులు స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారానే విశ్వాసాన్ని గెలుచుకోవచ్చని వారు హితవు పలికారు.ప్రజల అభ్యర్థనలను ఆలకించి తక్షణ పరిష్కారం అందించడం మా కర్తవ్యమని,ప్రజా పాలన దినోత్సవం ఆ దిశగా మాకు ప్రేరణనిస్తుందని వారు స్పష్టం చేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ దేశభక్తి వాతావరణంతో కళకళలాడాయి. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ రజనీకుమారి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటరాజా గౌడ్,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దేవేందర్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారి రాజు నారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం జాతీయ జెండాకు వందనాలు అర్పించారు.జెండా ఆవిష్కరణ అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్యను ప్రభుత్వ యంత్రాంగం ఆలకిస్తుంది. తక్షణ పరిష్కారం అందించడం ద్వారానే నిజమైన ప్రజా పాలన సాధ్యమవుతుంది. బాధ్యతాయుతంగా పనిచేయడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..



**రామాయంపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలో శ్రీకాళికాదేవి మనుమయ సంఘం పట్టణ అధ్యక్షులు కమ్మరి యాదగిరిచారి ఆధ్వర్యంలో శ్రీవిశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి మనుమయ సంఘం సభ్యులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కమ్మరి యాదగిరి చారి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం పంచకుల వృత్తులవారు ఈ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారన్నారు.ప్రాచీన భారత శాస్త్రాలలో వేదాలలో మరియు పురాణాలలో సృష్టికర్తగా ప్రశంసింపబడిన గొప్ప మహనీయుడన్నారు.ఆయనను దేవశిల్పి దేవతల వాస్తుకారుడు నిర్మాణకారుడుగా పిలుస్తారన్నారు.హిందూ మతంలో విశ్వకర్మకు ఎంతో ప్రాధాన్యత ఉందంటే ఆయనే దేవతలకు ఆయుధాలు పుష్పక విమానం వంటి అద్భుత నిర్మాణాలను సృష్టించినవాడుగా పేరొందినవాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి సంవత్సరం పట్టణం గ్రామాలలో ఆయన జయంతి ఉత్సవాలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కమ్మరి యాదగిరి చారి, ఉపాధ్యక్షులు కోడపర్తి పాండు చారి,సహాయ కార్యదర్శి కమ్మరి వెంకట్, గౌరవ అధ్యక్షులు ఉమ్మడాజీ రాములు చారి,ఉమ్మడాజీ శ్రీనివాస్ చారి వడ్ల ఆంజనేయులు చారి,మంచోళ్ళ నగేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## హైకోర్టు కాలనీ-హెచ్ఎంటి నగర్ కాలనీ నూతన లింకు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రూ.17 లక్షలతో చేపట్టిన లింకు రోడ్డు నిర్మాణ పనులు..



**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** రూ.17 లక్షల వ్యయంతో హైకోర్టు కాలనీ- హెచ్ఎంటి నగర్ లింకు రోడ్డు పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్,లతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యార్థం, ప్రజలకు లింకు రోడ్ల ద్వారా చాలా వెసులుబాటు కలుగుతుందని హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి నగర్ కి బాగా పాడైపోయిన రోడ్డుని వీలైనంత తొందరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సాయి జన్ శేఖర్, చిల్కానగర్, నాచారం డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కి దేవర శ్రీనివాస్ సన్మానం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి,తో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి శ్రీగజేంద్రసింగ్ షెకావత్ జీని బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.కేంద్ర మంత్రిని కలిసిన వారిలోగోలి మధుసూదన్ రెడ్డి,అన్ను యాదవ్,నీరాజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దావఖానలో అభిమాన నేత రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు






**రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా**

**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**తన అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నేతలు,అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని సర్కార్ దావఖాన ఆవరణలో మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ కట్ చేసి రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేశారు. ప్రజాసేవే తమ లక్ష్యమని రీతిలో,నైతిక విలువలను పాటిస్తూ రాజకీయాలలో వై.రవీందర్ యాదవ్ రానున్న రోజుల్లో గొప్ప పదవులు అనుభవించాలని ఈ సందర్భంగా పార్టీ నేతలు ఆకాంక్షించారు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు,పార్టీ నేతలకు అండగా నిలుస్తున్న వై.రవీందర్ యాదవ్ కు మరో మరో మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ నాయకులు వీరేశం గుప్తా, లక్ష్మణ్ నాయక్,రవి యాదవ్ జూపల్లి శంకర్,పిల్లి శేఖర్, సుజీవన్,బిశ్వ రామకృష్ణ,చిన్న యాదగిరి నందిగామ శ్రీనివాస్ రాములు మహేష్, బాలరాజ్,శివ శంకర్ రమేష్ నరేష్ కృష్ణయ్య రాజు తదితరులు,బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లాకేంద్రంలో ఉన్న వివిధ కార్యాలయాల్లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.వ్యవసాయ మార్కెట్ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయంతో పాటు సివిఆర్ భవనంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎందరో అమరుల పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు చేరువవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,లు బండి వేణుగోపాల్,సుధాకర్,సీనియర్ నాయకులు గందేచంద్రకాంత్,మనోహర్ గౌడ్, వకీల్ సంతోష్,కోట్ల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మహేష్,బోయ శరణప్ప,పోషల్ రాజేష్ బోయ రమేష్,వెంకుగౌ డ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి,పట్టణ మహిళా అధ్యక్షురాలు శారదా శివకుమార్,పల్ల అనిల్,యూసుఫ్ తాజ్,కుర్వ మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఎం ఆద్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభ



**నారాయణపేట,సెప్టెంబర్17(సూర్యరేఖ)** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం ) పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ జరిగింది.ఈ సభకు సిపిఎం జిల్లా నాయకులు జోషి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రాంరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బలరాం ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. 1947 ఆగస్టు15న భారతదేశ స్వాతంత్రం వచ్చిన నిజాం రాజు ఏలుబడిలో ఉన్న ప్రాంతం తెలంగాణ భారతదేశంలో విలీనం కాలేదు. ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ,నైజాం రాజు మీరు ఉస్మాన్ అలీఖాన్ కు మధ్య యధాత ఒప్పందం జరిగింది.స్వతంత్ర రాజ్యాంగ ఉండడానికి నెహ్రూ ఒప్పుకున్నారు.కానీ1946 సెప్టెంబరు11 నుండి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచా కిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభ,కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉధృతంగా సాగింది.నిజాం కాలంలో1500 మంది కమ్యూనిస్టులు,నెహ్రూ సైన్యం చేతిలో 2500 మంది కమ్యూనిస్టులు బలిఅయ్యారు.10 లక్షల ఎకరాల భూములు పంచుకున్నారు.కూలి పెంచుకున్నారు. 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించుకున్నారు. కమ్యూనిస్టు ఏలుబడిలోకి వస్తుందని భయపడి నెహ్రూ 1948 సెప్టెంబరు 13న సర్దార్ వల్లభాయ్ పటేల్ హెూమ్ మినిస్టర్ నాయకత్వంలో కేంద్ర సైనిక బలగాలను నైజాం రాజ్యంలోకి పంపారు. కేవలం నాలుగు రోజుల్లో ఎలాంటి రక్తం బొట్టు కారకుండ చర్చలు ద్వా రా 1948, సెప్టెంబరు 17 రోజు భా రతదేశంలో విలీనం చేయడం జరిగింది.ఈ విలీన దినోత్సవాన్ని ఆర్ ఎస్ఎస్, బిజెపి సపరివార శక్తులు విమోచన దినంగ హిందూ ప్రజలు ముస్లిం రాజు పైన విజయం సాధిం చినట్టుగా విస్తృతంగా ప్రచారం చేయటం సభలు సమావేశాలు,చెప్పడం జరుగుతుంది.ఇది వాస్తవంగా నిజాం రాజుకు వ్యతిరేకంగ హిందూ భూస్వాములు జాగిర్దారులు, జమీందారులు పట్వారిలు,పటేల్ ల దోపిడీకి వ్యతిరేకంగా వెట్టి చాకి రికి వ్యతిరేకంగా నీ బాంచన్ దొర,నీ కాల్ మొక్కుతా, అనే మట్టి మనుషులు తుపాకులు బట్టి పోరాడం వల్ల హిందువులు,ముస్లింలు సబ్బండ కులాలు అన్ని మతాలు కలిసి ఐక్యంగా ఉద్యమించడం వల్లనే విలీనం జరిగింది.హిందూ ముస్లిం ఘర్షణ కాదు.బిజెపి,ఆర్ఎస్ఎస్ సంపరివార్ దేశ స్వాతంత్ర పోరాటంలో లేరు.హిందూ ముస్లింల ఘర్షణ పేరుతో ఓట్ల రాజకీయం చేయడానికి బిజెపి ముందుకు వస్తుందని,ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.తెలంగాణ మొదటి నుండి లౌకిక భావాలు కలిగిన, అభ్యుదయ భావాలు కలిగిన,కమ్యూనిస్టు లకు అండ ఇచ్చిన తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులను ఆదరించాలను ఆదరించాలని తెలిపారు. మతోన్మాద బిజెపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అశోక్,కే.కాశప్ప,మాట్లాడారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులని హిందూ,ముస్లిం ఘర్షణగా బిజెపి,ఆర్ఎస్ఎస్ చెప్పడం శుద్ధ అబద్ధమని చరిత్రను వక్రీకరించడం సరైనది కాదని అన్నారు.దున్నేవానికి భూమి నేటికీ పంచలేదని తెలంగాణ సాయుధ పోరాట నినాదం దున్నేవానికి భూమి పంచడం10 లక్షల ఎకరాల భూములు పంచగా నాటి సైన్యం అండతో భూస్వాములు గుంజుకున్నారు.ఈ కార్యక్రమంలో నరహరి,శంకర్,బాబు,హన్మంతు,తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన నాయకులు చురుగ్గా పని..



**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** పార్టీలకు అతీతంగా అన్ని కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్న షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప,బిసి సేన నాయకులు ప్రతి ఒక్కరికి సపోర్టుగా ఉంటా అటున బిసి సేన నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడుపల్లి శంకర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్,టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మిగౌడ్,ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షులు స్రవంతి రాజు,15వ వార్డు అధ్యక్షులు అనురాధ ఉపాధ్యక్షులు సింధూరం,కార్యదర్శి పుష్పమ్మ సహాయ కార్యదర్శి పరమేశ్వరి బిసి చిన్న నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## బదిలీపై వెళ్లిన తహసీల్దార్ ను సన్మానం చేసిన జడ్పీటీసీ దంపతులు..



**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** కేశంపేట తహసీల్దార్గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మండల తహసీల్దార్ ఆజాం అలీని బుధవారం మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సన్మానించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ...రెవిన్యూ సమస్యల పరిష్కారంలో విశేషమైన సేవలు అందించారన్నారు.ఆయన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి,కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిరబ్రమేంద్రస్వామి పూజలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్17 (సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ డివిజన్ లోని శ్రీవిరబ్రమేంద్ర స్వామి దేవస్థానంలో విశ్వకర్మ కమిటీ శ్రీనివాసపురం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞమహెూత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె.పాషా,కుర్మా శ్రీకాంత్ అంగని సాయినాథ్,విశ్వకర్మ సంఘం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ చారి, రామచంద్రచారి,కోటేశ్వర చారి,కుమార్ చారి,నాగరాజు చారి,శ్రీనివాస్ చారి, రామ్ రెడ్డినగర్,కాసోజు నర్సింహచారి ఇతర కమిటీ సభ్యులుతో కలిసి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఓపెన్ రాంకింగ్ క్యారమ్ పోటీలు..



**బెల్లంపల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సీనియర్,జూనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ ఈనెల 26 నుండి 29వ తేదీ వరకు హైదరాబాదులోని ఖైరతాబాద్ లో జరుగుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.బాలరాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రాజన్న,లు తెలిపారు.ఖైరతాబాద్ లోని ఆనందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పోర్ట్స్ అకాడమీ ఆడిటోరియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు.పురుషులు, మహిళలు,వెటరన్ పురుషులు,మహిళలకు సింగిల్స్ పోటీలు అలాగే జూనియర్ (అండర్18)యూత్ (అండర్ 21)బాలురు,బాలికలకు సింగిల్స్ పోటీలు ఉంటాయన్నారు.ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు ఈనెల 23వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపించాలని వారు కోరారు.వివరాలకు 9440010404 మొబైల్ ను సంప్రదించాలని వారు కోరారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై సన్నాహక సమావేశం





హాజరైన శ్రీనగర్ కాలనీ ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** సోమాజిగూడ మాజీ కార్పొరేటర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ యాదవ్ అధ్యక్షతన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొంటూ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ అహమద్ అబ్బు ఖాన్ మోహన్ మధుకర్ యాదవ్, నర్సింగ్ గౌడ్,మారుతి రాములు,కవిత,ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు దేవేందర్, ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గంధం నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి కాపీని బండారి రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ఇటీవల మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన తీర్మాన కాపీని వారి కుటుంబ సభ్యులకు బుధవారం ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి అధికారులు అందజేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని,ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2025 ఆగస్టు 31వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులర్పించడం జరిగిందని మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ,శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."అను సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి బండారి రాజిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించిందని ఆ లేఖలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు..



**నారాయణఖేడ్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్.జి.ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.అండర్-17 విభాగంలో నలుగురు విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా ఎస్.జి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జితేందర్,విజయ్,రమేష్, లు తెలిపారు.వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్,సంతోష్, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టిలు,ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యమే కుటుంబ,సమాజ ఆరోగ్యం





**నారాయణపేట,సెప్టెంబర్ 17 (సూర్యరేఖ)** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం,ఆ తర్వాత సమాజం ఆరోగ్యంగా ఉంటుందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికారెడ్డి అభిప్రాయపడ్డారు.బుధవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో జాతీయ కార్యక్రమమైన "స్వస్థ్ నారి శశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్నికారెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా గ్రంథా లయ చైర్మన్ వార్ల విజయకుమార్ హాజరై ఉచిత "మెగా హెల్త్ క్యాం ప్"ను ప్రారంభించారు.ఈ మెగా హెల్త్ క్యాంపులో మహిళలు,చిన్న పిల్లలను ఎక్కువ భాగస్వామ్యం చేయాలని,ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఒక కుటుంబం శక్తి వంతంగా ఉంటుందనే ప్రధాన లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని శాసనసభ్యురాలు డాక్టర్ పర్నికారెడ్డి అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్,లు తమ ప్రసంగంలలో తెలిపారు.ఈ క్యాంపులో స్పెషలైజేషన్ డాక్టర్లను ప్రతి మండల కేంద్రాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో పని దినం ఈనెల 17 నుండి అక్టోబర్ 02వరకు 12 రోజుల వరకు వివిధ కేంద్రాలలో క్యాంపులు నిర్వ హించడం జరుగుతుందని అత్యధిక సంఖ్యలో మహిళలు పిల్లలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి,గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.కే.జయచం ద్ర మోహన్,మెడికల్ కాలేజీ విద్యా ర్థులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిభిరంలో కార్వాన్ బీజేపీ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ శ్రేణులు..






**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్17 (సూర్యరేఖ)** నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయ అనుబంధ గోల్కొండ జిల్లా కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినను పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిభిరం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా పార్టీ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని రక్తం దానం చేశారు.ఈ సందర్భంగా జగదీష్ కుమార్ మాట్లాడుతూ..భారత ప్రధాని నరేంద్రమోడీ భారతీయుల గుండె చప్పుడని నవ భారత నిర్మాణానికి పూనుకున్న మరో విశ్వకర్మయని భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్న స్వచ్ఛమైన భారతీయుడు,ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీయని కొనియాడుతూ వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వకర్మ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలపాలి









జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్ ప్రతినిధి,సెప్టెంబర్17(సూర్యరేఖ)**విశ్వకర్మ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలపాలని జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో శ్రీవిశ్వకర్మ మహర్షి చిత్రపటానికి మంత్రి వివేక్ వెంకటస్వామి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. విశ్వకర్మ మహర్షి కర్మయోగం,శిల్పకళ,నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడిగా భావించబడతారని కొనియాడారు.నేడు మనం కేవలం ఉత్సవం జరుపుకోవడమే కాకుండా విశ్వకర్మ మహర్షి బోధించిన శ్రమకు గౌరవం కర్మకు ప్రాధాన్యం, నైపుణ్యానికి విలువ అనే సందేశాన్ని మన జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలని కోరారు. ప్రతి పని చిన్నది పెద్దది అని చూడకుండా కష్టపడి,నిజాయితీతో పనిచేస్తేనే మన జీవితం సార్థకమవుతుందని అందువల్ల మనమందరం శ్రమకు గౌరవం ఇవ్వాలన్నారు. చేసే పనిలో పెంపొందించుకోవాలన్నారు.సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పిద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావ్ కాంగ్రెస్ జిల్లా నేతలు ఆంజనేయులుగౌడ్,రాజిరెడ్డి, తొడుపునూరి చంద్రపాల్,బొజ్జ పవన్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు,తదితరులు ఉన్నారు.


# ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా భారీగా రక్తదాన కార్యక్రమాలు

## జిల్లా కోకన్వీనర్ పసుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు..

## జనహృదయ నేత మోడీకి షాద్‌నగర్ యువత రక్తార్పణ..

## హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** జన హృదయ నేత,దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు బీజేపీ సేవా పక్వాడ్ జిల్లా కో కన్వీనర్ పసుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నాలుగు కేంద్రాలలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించారు.ఇందులో భాగంగా కొందుర్గ్ మండలంలో 75 యూనిట్లు కేశంపేట మండలంలో 75 యూనిట్లు,కొత్తూరు సెంటర్ లో47 యూనిట్లు,షాద్‌నగర్ టౌన్ లో 30 యూనిట్లు,మొత్తం 227 యూనిట్ల రక్తదానం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిలుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల ఇంచార్జ్‌లు వెంకటేష్ గుప్తా,భూపాల చారి దేపల్లి అశోక్ గౌడ్,మనోహర్ రెడ్డి,చెంది మహేందర్ రెడ్డి,మచ్చ సుధాకర్,మున్సిపాలిటీ/మండల అధ్యక్షులు హరి భూషణ్ పటేల్,పిట్టల సురేష్ రోళ్ళ రాధికగౌడ్ రణధీర్ అరవింద్, లక్ష్మీకాంత్ రెడ్డి మహేందర్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కురుమయ్య ఈసరి సత్యం రఘురాములుగౌడ్ నాగరాజు,రఘు బోయ శంకర్,చెక్కల చెన్నయ్య బోయ అశోక్ తదితరులు కూడా విశేషంగా సహకరించారు.మోడీ అభిమానులు,పార్టీ కార్యకర్తలు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మహత్తర సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సేవా పక్వాడ్ జిల్లా కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మొత్తం 227 యూనిట్ల రక్తదానం చేయడం మా ఎంతో గర్వకారణం. మీరు దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తూ ఉన్న ఈ ప్రయాణంలో మేము మీ ఆలోచనలతో మీ ప్రేరణతో మీ కృషితో ముందుకు సాగుతున్నాం .మీరు దేశానికి చేసిన సేవకు కృతజ్ఞతగా మేము చేసిన ఈ రక్తదానం, మా హృదయాల నుండి మీకు అందించే నిజమైన జన్మదిన శుభాకాంక్షలు. మోడీజీ మీరు దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండి దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మేమందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు..



# మళయాళ స్వామి ఆశ్రమంలో అన్నదానం చేసిన భీమారం వీరేశం





పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈటల గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్.

**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** అభిమాన నేత జన్మదినం రోజున అన్నదానం చేసి అభిమానాన్ని చాటాడు.బీఆర్ఎస్ నాయకుడు భీమారం వీరేశం..బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్ జన్మదిన పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని మళయాళ స్వామి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగానే అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ ప్రారంభించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.రవీందర్ యాదవ్ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని,ప్రజా నాయకుడిగా ప్రజా సేవలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,వైస్ చైర్మన్ నటరాజ్,మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,మాజీ కౌన్సిలర్లు యుగంధర్, బచ్చలి నరసింహా,పిల్లి శేఖర్,సుధీర్,జూపల్లి శంకర్,చిన్న యాదగిరి మాజీ సర్పంచులు రాములు చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ నాయకులు రవి యాదవ్,లంకాల రాఘవేందర్ రెడ్డి నందిగామ శ్రీనివాస్ బాలరాజు,శివ,రాజేష్ నాయక్ రామకృష్ణ రెడ్డి నరేష్,కృష్ణ,గుండు అశోక్,కావలి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి 100 పడకల ఆసుపత్రి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రజలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు,రోగులు,రోగుల బంధువులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.హాస్పిటల్ కి ప్రతిరోజూ వస్తున్న ఒపీలు,రెఫరల్ కేసులు,ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతి వివరాలు తదితర వాటిపై హాస్పిటల్ సూపరింటెండెంట్,ను అడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదుపాయాల కల్పనకై రూ.5.31 కోట్లు మంజూరికై ప్రతిపాదనలు పంపామని తెలిపారు.త్వరలో 100 పడకల ఆసుపత్రినీ అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీఖాన్,తహశీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి,ఆసుపత్రి సూపరింటెండెంట్ విష్ణువర్ధన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఖదీర్, సర్వర్ పాషా,మహ్మద్ ఇబ్రహీం,శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి..

వైద్యాధికారి డాక్టర్.జువేరియా బేగం



**నాగల్ గిద్ద,సెప్టెంబర్17(సూర్యరేఖ)** మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండడంతో పాటు అవగాహన కలిగి ఉండాలని కరస్ గుత్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జువేరియా బేగం అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఇరక్ పల్లి గ్రామంలో మహిళలకు శశక్తినారి సశక్తి పరివార్ పథకంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు..



**నాగల్ గిద్ద,సెప్టెంబర్17(సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ శివకృష్ణ, ఎంపీడీవో మహేశ్వర రావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు


## ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా శంకర్ పల్లిలో రక్తదాన శిబిరం..



**శంకర్ పల్లి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు శంకర్ పల్లి పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మహానీయుడని కొనియాడారు.సింధూర ఆపరేషన్ చేపట్టి భారతదేశం యొక్క తడాఖాను పాకిస్థాన్ కు చూపించారని చెప్పారు.నరేంద్రమోడీ 100 సంవత్సరాలు జీవించి దేశానికి మరిన్ని సేవలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,చేకూర్త కృష్ణారెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాములుగౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి,మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ మాజీ ఏఎంసీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్,మండల బిజెపి అధ్యక్షులు లీలావతి భయానంద్,మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకావిష్కరణ చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశం..

**రంగారెడ్డి,సెప్టెంబర్ 17(సూర్యరేఖ)** ప్రజపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు,మాజీ వార్డ్ సభ్యులు హాజరుకావడం జరిగింది...



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు సభ

**బెల్లంపల్లి,సెప్టెంబర్1 (సూర్యరేఖ)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు కన్నాల బస్తీలో ఘనంగా ముగిసింది.పార్టీ సీనియర్ సభ్యులు అడ్డుల్ లింగయ్య,సింగారపు పీతాంబర్, బొల్లం తిలక్ అంబేద్కర్,బూర్ల సమ్మయ్య జెండాలు ఆవిష్కరించారు.పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర సభ్యుడు బొల్లం పూర్ణిమ,జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య,పట్టణ సహకారదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,డిఆర్ శ్రీధర్ పాల్గొన్నారు. అమరులకు జోహార్ అర్పిస్తూ చెప్ప నరసయ్య, బొల్లం పూర్ణిమ జూపాక కొమురయ్య,అక్క పెల్లి బాబు సన్మానించబడ్డారు.హైదరాబాదు రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో భారీ బహిరంగ సభ నిర్వహించి సాయుధ పోరాట ప్రాముఖ్యత తెలియజేశారు.తెలంగాణ సాయుధ పోరాటం



నైజాం,జమీందారు అకృత్యాలకు వ్యతిరేకంగా తుపాకులు చేత సాగిన పోరాటం.4,500 కమ్యూనిస్టులు అమరులైన సంఘటనను స్మరించి బిజెపి నక్సలైట్లను ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నట్టు విమర్శించారు.జిల్లా సమితి సభ్యులు రత్నం రాజ్యం,జె.సి మాణిక్యం,పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్,మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ లో ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**దేశప్రధాని భారత దేశ ప్రతిష్టని ప్రపంచంలోనే అగ్రస్తానానికి తీసుకువెళ్లిన జన నేత నరేంద్రమోడీ 75వ జన్మదిన వేడుకలు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,రాజిరెడ్డి యోగేశ్వర్ రెడ్డి,అన్వర్, గంధమల్ల గోపి,వేణుగోపాల్,క్రాంతికుమార్ చారీ సురేష్, సుభాష్,మంజులవాణి, అరుణ,కళావతి లావణ్య,పార్వతి కాలనీ వాసులు మీసాల యాదగిరి,తెలిఫోన్ యాదగిరి,వేముల యాదయ్య వేముల ముత్యాలు,కోటి,సాబెర్ భాయ్, కనకయ్య,గణేష్ సింగ్ సురేష్, మరియమ్మ,నర్సమ్మ, విజయలక్ష్మి,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిపిఓను సన్మానించిన మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్.



**కామారెడ్డి,సెప్టెంబర్ 17(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు పాత రాజం పేట గ్రామానికి ఇంతకుముందు వీఆర్వో ఉండే వారు ఇప్పుడు వాళ్ళ ప్లేస్ లో జిపిఓగా రవి,ని ప్రభుత్వం పాతారాజ్యంపేట గ్రామరవిని నియమించింది.ఈ శుభ సందర్భంలో జిపిఓను పాత రాజంపేట పోచమ్మ గుడి వద్ద మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఎస్.కె హైమత్,బిరవి రాజ కుమార్,కిషన్,భాస్కర్,వెంకట్, కొండల్ రెడ్డి చంద్రం భూమయ్య,నరేష్ రెడ్డి,భాస్కర్, రమేష్ బాలరాజు,లింగం రాజయ్య,లక్కాకుల రమేష్ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎం కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రజాపాలన**

**జిఎం.ఎన్.రాధాకృష్ణ**



**మందమర్రి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రజల భాగస్వామ్యం,సమస్యలకు పరిష్కారం,ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రజాపాలన అని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు.ఏరియాలోని జీఎం కార్యాలయంలో బుధవారం సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం ఎన్.రాధాకృష్ణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర ప్రజలకు పండుగ లాంటిదని,ప్రజలకు జవాబుదారిగా ఉండి,పాలనలో భాగస్వామ్యం కల్పించడం, గర్వంతో జరుపుకుంటున్న రోజు ప్రజాస్వామ్యానికి ఉత్సవం జరుపుకునే రోజు అని,ప్రజల సహకారంతో ప్రజా పాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలనీ,ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు.ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు తమ వద్ద ఉన్న ఫైల్స్ అన్నింటిని పూర్తి చేసి జీరో పెండెన్సీ విధంగా అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ,సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాం సుందర్,డీజీఎం ఈఅండ్ఎం ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొల్చారం మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**కొల్చారం,సెప్టెంబర్17 (సూర్యరేఖ)** తెలంగాణకు నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17న వచ్చిందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన దినోత్సవం బుధవారం జరుపుకుంటున్నట్లు కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు.మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను తాహసిల్దార్ శ్రీనివాస్ చారి బుధవారం ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫీకున్నిసా, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అహ్మద్ మొయినుద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ రమేష్,వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ కారి శ్వేతకుమారి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్,ఆర్ ఐ.ప్రభాకర్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఏఈఓలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.రంగంపేట సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ ఆరిగే రమేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం సీఈవో నవీన్,సిబ్బంది బీరప్ప,శ్రీనివాస్,డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా కార్మిక దినోత్సవం..

**జెండా ఆవిష్కరించిన బిజెపి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ బాలచందర్**




**ఉప్పల్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**విశ్వకర్మదినోత్సవం,జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో బిఎంఎస్ పతాకాన్ని ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆవిష్కరించి విశ్వకర్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ... భారతదేశంలో విశ్వకర్మ దినోత్సవం అయిన సెప్టెంబర్ 17ను జాతీయ శ్రామికుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు భారతీయ మాజ్దూర్ సంగ్ కోటి మందికి పైగా సభ్యులు కల్గిన అతిపెద్ద కార్మిక సంఘం అని,ఈ సంఘం ఎల్లప్పుడూ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కార్మికుల హక్కుల కోసం,కార్మికుల శ్రేయస్సు కోసం, కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు ఎల్లవేళలా కృషి చేస్తూ, జాతీయ భావాలు కల్గిన కార్మిక సంఘం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డి. కోట తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న పివి నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం 5వ స్థానకోత్సవం

**526 మంది విద్యార్థులకు గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా డిగ్రీల ప్రధానం.**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)**ఈనెల 19న పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఐదవ స్నాతకోత్సవం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి జ్ఞాన ప్రకాష్ తెలిపారు.బుధవారం పశువైద్య విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.2023-2024 సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించిన 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేస్తామని చెప్పారు. వీరిలో 16 మంది పీహెచ్ డి పట్టబద్రులు,69 మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్,349 మంది బ్యాచ్ లర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బండ్రీ,54 మంది బీటెక్ డైరీ (టెక్నాలజీ),40 మంది బ్యాచ్ లర్ ఆఫ్ ఫిషరీ సైన్స్ పట్టబద్రులు ఉన్నారు.ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు బంగారు పతకాలు ప్రధానం చేయనున్నామని తెలిపారు. అలాగే ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు బహుకరిస్తామని వెల్లడించారు.స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్, కులపతి జిష్ణు దేవ్ శర్మ,నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ మీనిష్ షా ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్టర్ ప్రొఫెసర్ శరత్ చంద్ర, డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ కిషన్ కుమార్,డాక్టర్ జయలక్ష్మి,డాక్టర్ సతీష్ కుమార్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..



**కొల్చారం,సెప్టెంబర్17(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో విశ్వకర్మ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేశారు.అనంతరం మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి,గ్రామ అధ్యక్షులు కమ్మరి దుర్గపతిచారి,లు మాట్లాడుతూ...మనమందరం శ్రమను గౌరవిస్తూ, పనిని పూజలాగా భావిస్తూ,నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని,సంకల్పం చేసుకుందాం..విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు,సృజనాత్మకత,సమృద్ధి నిండాలని కోరుకుంటున్నామని చెప్పారు.అలాగే విశ్వకర్మ విగ్రహంను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలని తెలిపారు.విశ్వకర్మ జయంతి అంటే కేవలం ఒక కులానికి కాకుండా యావత్ ప్రపంచాన్ని సంబంధించిందని అందరూ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు.అలాగే జగతికి సృష్టికర్మ అయినటువంటి విశ్వకర్మ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వకర్మ సభ్యులు కమ్మరి దశరథం చారి,వడ్ల నర్సింలు చారి,వడ్ల కృష్ణమూర్తి చారి,వడ్ల సిద్దయ్య చారి,వడ్ల వీరస్వామిచారి,వడ్ల బ్రహ్మంచారి,కమ్మరి హరీష్ చారి,వడ్ల ఎల్లయ్యచారి, కమ్మరి అశోక్ చారి,కమ్మరి శ్రీహరిచారి,కమ్మరి ఈశ్వర్ చారి,కమ్మరి లక్ష్మణ్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్

**సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్ రాజ్ కుమార్ నియామకం..**



**నారాయణ్ ఖేడ్. సెప్టెంబర్17(సూర్యరేఖ)** ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి,రాష్ట్ర అధ్యక్షులు బి.సర్వేందర్ ఆదేశానుసారంగా బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ గౌస్ చీస్తి , ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ హాజరయ్యారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్ రాజ్ కుమార్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం ప్రకటించారు.గతంలో సంఘం జిల్లా చైర్మన్ గా,పలు సంఘాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని,అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు,మానవ హక్కుల పరిరక్షణ,అవినీతి నిర్మూలన కొరకు జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్ రాజ్ కుమార్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.తనపై నమ్మకముతో ఎంపిక చేసిన అబ్దుల్ రహీమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సిహెచ్. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ గౌస్ చిస్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనో దిన్ ఖురేషి,డివిజన్ అధ్యక్షుడు ఎస్.నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత గురించి వేసే ముందడుగు దేశ అభ్యున్నతికి తోడ్పడుతుంది





**ఏరియా జిఎం.రాధాకృష్ణ**

**మందమర్రి,సెప్టెంబర్ 17(సూర్యరేఖ)** పరిశుభ్రత గురించి వేసే ముందడుగు తెలంగాణ రాష్ట్రాన్ని,భారత దేశాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు.స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛతాహి సేవ-2025 కార్యక్రమాన్ని జిఎం కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రారంభించి కార్యాలయం అధికారులు ఉద్యోగులతో పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాపల్ పోస్ట్ ఆఫీస్ నుండి సివిల్ కార్యాలయం వరకు రహదారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను జిఎం స్వయంగా తొలగించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ... ఏరియాలోని కార్మిక కాలనీలలో కార్మిక కుటుంబాల సభ్యులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,చెత్తా చెదారం లేకుండా చూడాలని సూచించారు.ప్రపంచంలోని ఏ దేశంలో నైనా పరిశుభ్రత కనిపిస్తుందంటే దానికి కారణం ఆదేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగా ఉంచటమేనని తెలిపారు. కార్యాలయంలో అవసరం లేని వ్యర్థాలను తొలగించి ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను పోషించాలన్నారు. మహాత్మగాంధీజీ పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారని దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ తెలంగాణాను సాధించి తద్వారా స్వచ్ఛభారత్ ను సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయప్రసాద్ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఎన్విరాన్ మెంటల్ అధికారి వెంకటరెడ్డి,డీజీఎం ఆర్విఎస్ఆర్కే ప్రసాద్,ఎంవీటిసి మేనేజర్ శంకర్ సీనియర్ పర్సనల్ అధికారి శంకర్,ఏఐటియుసి పిట్ సెక్రటరీ గీతిక, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





**మందమర్రి,సెప్టెంబర్17(సూర్యరేఖ)** పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రజాపాలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 రాష్ట్ర చరిత్రలో ఒక గౌరవ ప్రదమైన రోజు అని,1948లో నిజాం పాలన నుండి విముక్తి పొందడం జరిగిందని విమోచనతో తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం ప్రజాస్వామ్యం, స్వీయ పాలన సాధ్యమైందన్నారు. దేశ స్వాతంత్రానికి ఏకత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీక సెప్టెంబర్ 17 అని అన్నారు. ప్రజాపాలనలో పట్టణ ప్రజలు భాగస్వామ్యమై పట్టణ అభివృద్ధి,శుభ్రత, పర్యావరణ పరిరక్షణ,మంచినీటి సరఫరా,సురక్షిత వాతావరణం,బలమైన పౌర సదుపాయాలు,రోడ్లు వంటి అన్ని రంగాల్లో,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతో విజయ వంతంగా అమలు చేస్తూ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.అనంతరం ఈ నెల17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛహీసేవ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం నుండి ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛహి సేవ ప్రతిజ్ఞ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి పి. కృష్ణ ప్రసాద్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ.సమీర్, జూనియర్ అసిస్టెంట్లు ఈ.వసంత్ ఎన్.రాజకుమార్, వార్డు అధికారులు బిల్ కలెక్టర్లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏం.గోపికృష్ణ,డాటా ప్రాసెసింగ్ అధికారి బి. శ్యాంబాబు,సిస్టం మేనేజర్ ఏ.శిరీష్, సిస్టమ్ అసిస్టెంట్ వి.ప్రభాకర్ రెడ్డి,ఈ.కుమార్ మెప్మా విభాగం ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం,24 వార్డుల రిసోర్స్ పర్సన్లు,మున్సిపల్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# శిల్పకళ,వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ





**విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** విరాట్ విశ్వకర్మ ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్లో విశ్వకర్మ దేవాలయంలో ప్రత్యేక పూజ, హోమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దేవాలయాల కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ప్రజలందరికీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే విధంగా ఒక పండుగ వాతావరణ కల్పించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారని తోకల శ్రీనివాస్ రెడ్డి వివరించారు.అదే విధంగా స్వామి చల్లని ఆశీస్సులు,దీవెనలు ఎల్లప్పుడు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.శిల్పకళ వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ అని తోకల శ్రీనివాస్రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసాచారి ఆలయ ప్రధాన కార్యదర్శి కసోజు మాధవాచారి దేవాలయ కమిటీ సభ్యులు పులిగిల్ల జ్ఞానేశ్వర్ చారి,రాంపల్లి రవీందర్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## టీజీజేఏసీ నిరంతర పోరాటంతోనే జీఓ190




**మంచిర్యాల,సెప్టెంబర్17(సూర్యరేఖ)**టీజీజేఏసీ నిరంతర పోరాటం వల్లనే జీఓ.317 బాధితుల కొరకు డిప్యూటేషన్/ ట్రాన్స్ఫర్ జీ ఓ సాధించినట్లు బుధవారం మంచిర్యాల జిల్లా జేఏసి ఛైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,క్యాబినెట్ సబ్ కమిటీ (ఉద్యోగులు)చైర్మన్, కమిటీ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,మహేష్ దత్ ఎక్క,స్పెషల్ సిఎస్ జిఏడి సర్వీసెస్,లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.జీవో 317 బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలని నిరంతరం శ్రమిస్తూ,ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, ఎప్పటికప్పుడు కలుస్తూ ఇట్టి జిఓ తీసుకొచ్చిన టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు,లకు మంచిర్యాల జిల్లా టీజీజేఏసీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి,కో- చైర్మన్లు పొన్న మల్లయ్య శ్రీపతి బాపు,ధరణ, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..





**రాజేంద్రనగర్,సెప్టెంబర్17(సూర్యరేఖ)** విశ్వకర్మ భగవానుడు ప్రతి వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని, కృషి ప్రేరణను అందించేలా నిలుస్తాడని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.సృష్టికర్త విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవ్ పల్లి డివిజన్ శాంతినగర్ కాటేదాన్ లో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం,శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్తీక్ రెడ్డి హాజరై విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి వ్యక్తి తన సామర్థ్యాన్ని విస్తరించి,కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని అభివృద్ధిని సాధించాలని ఉద్ఘాటించారు.విశ్వకర్మ జయంతి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పండుగగా గుర్తించబడిందన్నారు.శిల్పకారులు యంత్రకారులు,మెకానికల్ ఇంజనీర్లు వృత్తిపరులు ఈ దినాన్ని తమ ఉపకరణాలు పవిత్రీకరించి,మంచి పనితీరుకు సంకల్పం తీసుకునే రోజుగా జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం సంప్రదాయ పూజా విధానాలను కొనసాగించడం,సాంకేతికత అభివృద్ధిలో ప్రేరణ కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు ఎస్.వెంకటేష్,మాజీ కౌన్సిలర్ దేవాలయ వ్యవస్థాపకులు పులిగిళ్ళ శ్రీనివాస చారి,కాసోజి మాధవాచారి రమేష్ చారి రవీంద్రచారి రాము యాదవ్ రాఘవేందర్ యాదవ్ మైసిరెడ్డి జి.రాజు మధుచారి మహేందర్ ముదిరాజ్,సునీల్,భాస్కర్ నేత,అశోక్ కుమార్ సరిత అరుణరెడ్డి,రవీందర్ యాదవ్,రాజశేఖర్ రెడ్డి,మల్లేష్ నేత,శంకర్ నాయక్ రిషి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,